క్లుప్తంగా

ఆర్థికసాయం అందజేత

ఎన్‌పీకుంట: మేకలచెరువు గ్రామానికి చెందిన వినోద్‌కుమార్ కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు డాక్టర్ బత్తల వెంకటరమణ సోమవారం బాధితుని స్వగ్రామానికి వెళ్లి పరామర్శించారు. వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10,000 ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో నాయకులు ప్రకాష్,చంద్రశేఖర్ నాయుడు, చలపతి తదితరులున్నారు.

నృత్య కళాకారులకు..

కదిరి టౌన్: ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జూన్ 4న అభినవ కర్ణాటక రాజ్య నృత్య మహోత్సవం, హిందూపురం కళాబృందం ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం కళాకారులకు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ బత్తల హరిప్రసాద్ రూ. 5 వేల ఆర్థిక సాయం అందజేశారు.

బీమా చెక్కు అందజేత

కదిరి అర్బన్: స్థానిక ఆర్టీసీ డిపోలో డ్రైవర్‌గా పనిచేస్తూ చనిపోయిన విశ్వనాథ్‌కు రూ. 5 లక్షల ఇన్సూరెన్స్ డబ్బు మంజూరైంది. ఈ మొత్తాన్ని సోమవారం డీఎం మైనోద్దీన్ మృతుని భార్య ఉమాదేవికి చెక్కు రూపంలో అందజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ హరిమోహన్ తదితరులున్నారు.

తెలంగాణ వాసి దుర్మరణం

రామగిరి: ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడిన ఘటనలో తెలంగాణ వాసి దుర్మరణం పాలయ్యాడు. రామగిరి మండలం భానుకోట నుంచి హిందూపురానికి కేఎస్‌బీ ప్రాజెక్ట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో చేపట్టిన 220కేవీ విద్యుదీకరణ పనుల సబ్ కాంట్రాక్ట్‌ను తెలంగాణలోని రంగారెడ్డికి చెందిన షేక్ మీరావలి (48) దక్కించుకున్నారు. దగ్గరుండి పనులు చేయిస్తున్నారు. ఆదివారం పెనుకొండ సమీపంలో మావటూరు వద్ద పనులు ముగించుకుని తిరుగు ప్రయాణంలో కర్ణాటకలోని తిరుమణిలో మద్యం సేవించారు. అర్ధరాత్రి ద్విచక్ర వాహనంపై వెళుతూ వేగాన్ని నియంత్రించుకోలేక రామగిరి వద్ద మలుపులో అదుపు తప్పి కిందపడి అక్కడికక్కడే మృతి చెందారు.

ఉపాధి కూలీకి గాయాలు

చెన్నేకొత్తపల్లి: ఆమిదాల కుంటలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఉపాధిహామీ కూలీ ఓబిరెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. ఓబిరెడ్డి, ఉపాధి పనులు ముగించుకొని తిరిగి గ్రామానికి వెళ్తుండగా ధర్మవరం కొత్తపల్లి ప్రధాన రహదారిపై అతన్ని కారు ఢీకొంది. దీంతో ఓబిరెడ్డికి కాలు పూర్తిగా నుజ్జునుజ్జయ్యింది. స్థానికులు 108 వాహనంలో పుట్టపర్తి ప్రభుత్వాస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.

మేం పేదల పక్షం

- చంద్రబాబు పెత్తందార్ల పక్షం
- ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి ధ్వజం



వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి

కదిరి: తాము పేదల పక్షమైతే.. చంద్రబాబు పెత్తందార్ల పక్షమని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి ధ్వజమెత్తారు. నాలుగేళ్లలోనే అనేక సంస్కరణల ద్వారా విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి జగన్ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇల్లులేని నిరుపేదలు ఉండకూడదనే ఉద్దేశంతో అర్హులందరికీ మంజూరు చేసి ఏకంగా ఊళ్లకు ఊళ్లే నిర్మిస్తున్నారని తెలిపారు. దీన్ని టీడీపీ నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారని విమర్శించారు. పేదలకు ఇల్లు ఇస్తుంటే దానికి వ్యతిరేకంగా న్యాయస్థానాలను ఆశ్రయించిన దౌర్భాగ్యుడు చంద్రబాబు నాయుడు అని దుయ్యబట్టారు. వైఎస్ జగన్ పాలనకు నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా కదిరిలో సోమవారం ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన బైక్ ర్యాలీ భారీ సక్సెస్ అయింది. ఎండ మండిపోతున్నా వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఏమాత్రం లెక్కచేయకుండా ర్యాలీలో పాల్గొన్నారు. స్థానిక ఆర్ అండ్‌బీ బంగ్లా నుంచి ప్రారంభమైన ర్యాలీ వేమారెడ్డి సర్కిల్, అంబేడ్కర్ సర్కిల్, జీవిమాను సర్కిల్, కోనేరు సర్కిల్, క్లాక్ టవర్ మీదుగా మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహం వరకూ సాగింది. అక్కడ మహానేత వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. 2014లో అబద్ధపు హామీలతో చంద్రబాబు గద్దెనెక్కి ప్రజలకిచ్చిన ఒక్క హామీ కూడా సక్రమంగా నెరవేర్చలేదని, మళ్లీ ఇప్పుడు మరిన్ని అబద్ధపు హామీలు గుప్పిస్తున్నారన్నారు. చంద్రబాబు మోసగాడని ప్రజలందరికీ తెలుసన్నారు. కదిరి నియోజకవర్గంలో ఈ నాలుగేళ్లలో జరిగిన అభివృద్ధి గతంలో ఎన్నడూ జరగలేదని తాము గర్వంగా చెబుతామన్నారు. అనంతరం జగనన్న కాలనీని సందర్శించి ఒక ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన వ్యక్తి ప్రభుత్వం తనకు ఇచ్చిన సెంటు స్థలంలో అద్భుతంగా నిర్మించుకున్న ఇంటిని ఎమ్మెల్యే ప్రారంభించారు.

ఎమ్మెల్యే పరామర్శ



మాజీ సర్పంచ్ గోవిందరెడ్డిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

నల్లమాడ: మండలపరిధిలోని చెంద్రాయునిపల్లికి చెందిన బీ.రఘునాథరెడ్డి (65) అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి గ్రామానికి వెళ్లి రఘునాథరెడ్డి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుని భార్య హేమలత, కుమారుడు నాగార్జునరెడ్డిని పరామర్శించి ఓదార్చారు. పాతబత్తలపల్లిలో రోడ్డు ప్రమాదంలో కాలు విరిగి చికిత్స ఇంటివద్ద చికిత్స పొందుతున్న ఈడిగ వెంకటరమణను ఎమ్మెల్యే పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గోవిందరెడ్డి నరాల సంబంధిత వ్యాధితో నడవలేక గత కొన్నేళ్లుగా మంచాన పడ్డాడు. ఎమ్మెల్యే ఆయన్ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. శస్త్ర చికిత్స కోసం తిరుపతిలోని స్విమ్స్ ఆస్పత్రికి వెళ్లాలని, తాను సహకరిస్తానని ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కుళ్లాయినాయక్, వ్యవసాయ సలహా బోర్డు చైర్మన్ రఘునాథరెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాసరెడ్డి, స్థానిక నాయకులు మూర్తి, బూత్ కమిటీ కో కన్వీనర్ నారపరెడ్డి, రాజ్‌కుమార్, గోపాల్‌రెడ్డి, శివారెడ్డి, హరినాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సజావుగా ఆర్డీటీ సెట్

ధర్మవరం: ధర్మవరంలోని ప్రైవేటు బాలికల జూనియర్ కళాశాలలో సోమవారం ఆర్డీటీ ఆధ్వర్యంలో ఆర్డీటీ సెట్ సజావుగా నిర్వహించామని రీజనల్ డైరెక్టర్ ప్రమీలకుమారి తెలిపారు. పరీక్షలను ఆమె పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఆర్డీటీ ఎస్‌టీఎల్ సురేంద్రకృష్ణ, ఏటీఎల్ శ్రీనివాసులు, కళాశాల నిర్వాహకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కేతిరెడ్డికి సన్మానం



గజమాలతో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

ధర్మవరం అర్బన్: హౌసింగ్ లబ్ధిదారులతో భారీ ర్యాలీ చేపట్టిన ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని వైఎస్సార్ విద్యార్థి విభాగం నాయకులు సోమవారం గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి తదితరులున్నారు.

నేడు భారీ బైక్ ర్యాలీ

ఓడీ చెరువు: పేదల ఇళ్ల స్థలాలను శ్మశానవాటికలతో పోల్చిన చంద్రబాబు వైఖరికి నిరసనగా, సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంతకానికి నాలుగేళ్లు అయిన సందర్భంగా మంగళవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ పుట్టపర్తి కేంద్ర కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. మహమ్మదాబాద్ క్రాస్ నుంచి ఉదయం 7.30 గంటలకు ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బైక్ ర్యాలీని ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ర్యాలీ ఓడీ చెరువు, నల్లమాడ, వెంగలమ్మచెరువు, కర్నాటక నాగేపల్లి, బుక్కపట్నం, కొత్తచెరువు, మామిళ్లకుంటక్రాస్ మీదుగా పుట్టపర్తి గణేష్ సర్కిల్, సత్యమ్మ సర్కిల్ వరకూ సాగనున్నట్లు చెప్పారు. విజయవంతం చేయాలని కోరారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



కొత్తచెరువు మండలం మీర్జాపురంలో విత్తన వేరుశనగ కాయల పంపిణీ

తలుపుల: రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. మండలంలోని వేపమానిపేట రైతు భరోసా కేంద్రంలో రైతులకు సబ్సిడీ వేరుశనగ విత్తన కాయలను ఎమ్మెల్యే సోమవారం పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టీడీపీ హయాంలో విత్తన వేరుశనగ కాయల కోసం పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఉండేదని, నేడు అన్నదాతల చెంతనే కాయలు తీసుకొనేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చర్యలు తీసుకున్నారన్నారు. ఎంపీపీ రఫీనాయక్, మాజీ సర్పంచ్‌లు పురుషోత్తంరెడ్డి, పయాజ్ అహమ్మద్, సాయిరెడ్డి, వివేకానందరెడ్డి, రఘురాములు, బాబు, లోకనాథరెడ్డి, సాయి తదితరులున్నారు.

నాణ్యమైన విత్తన వేరుశనగ కాయలు

ముదిగుబ్బ: సబ్సిడీతో నాణ్యమైన విత్తన వేరుశనగ కాయలను అందించడం గర్వకారణమని మండల వైఎస్సార్‌సీపీ రైతు విభాగం అధ్యక్షులు సుధాకరరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు బీఏ ఓబిరెడ్డి అన్నారు. సోమవారం విత్తన వేరుశనగ కాయలను స్థానిక రైతు భరోసా కేంద్రంలో వారు పంపిణీ చేశారు. సచివాలయ కన్వీనర్ మల్లాగుండ్ల భాస్కర్, నాయకులు సేవేనాయక్, చంద్రాయుడు ఉన్నారు.

సద్వినియోగం చేసుకోండి

ఓడీ చెరువు: వేరుశనగ విత్తన కాయలను సద్వినియోగం చేసుకోవాలని అగ్రి అడ్వైజరీ బోర్డు మండల చైర్మన్ లక్ష్మిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రం వద్ద సోమవారం రైతులకు విత్తన కాయలను పంపిణీ చేశారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి షామీర్‌బాష, జిల్లా ప్రధాన కార్యదర్శి బాబా, ఉపసర్పంచు నారాయణ తదితరులు న్నారు.

బత్తలపల్లి(ధర్మవరం రూరల్): రైతులకు నాణ్యమైన విత్తన వేరుశనగ కాయలను అందిస్తున్నామని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కామిరెడ్డిపల్లి సుధాకరరెడ్డి, వైస్ ఎంపీపీ పాటిల్ కృష్ణారెడ్డి, ఉప వ్యవసాయ సంచాలకులు విద్యావతి, ధర్మవరం డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు క్రిష్టయ్య పేర్కొన్నారు. సోమవారం మండలంలోని కుణుతూరు ఆర్‌బీకేలో రాయితీ విత్తన వేరుశనగ కాయల పంపిణీ కార్యక్రమానికి వారు హాజరయ్యారు. సర్పంచు సత్యమయ్య, ఏఓ చిన్నవీరస్వామి తదితరులున్నారు.

ఎన్‌పీకుంట: ఎన్.పీ.కుంట-1, 2 రైతుభరోసా కేంద్రాలలో రైతులకు విత్తన వేరుశనగకాయల పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీపీ ఈటెరాము ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆంజినమ్మ, ఎంపీటీసీలు మగ్బూల్‌బీ, తిమ్మారెడ్డి, కోఆప్షన్ సభ్యులు సుబహాన్, ఆర్బీకే చైర్మన్ రామచంద్రారెడ్డి, వాటర్‌షెడ్ చైర్మన్ బయారెడ్డి, శ్రీరాములు, ఏఓ లోకేశ్వరరెడ్డి, ఆర్బీకే సిబ్బంది ధనలక్ష్మీ, యుగంధర్, ఆంజినాయక్ తదితరులు పాల్గొన్నారు.

రైతులందరికీ విత్తన వేరుశనగ

చెన్నేకొత్తపల్లి: రైతులందరికీ విత్తన వేరుశనగ అందజేస్తున్నట్లు జెడ్పీటీసీ గోవింద రెడ్డి తెలిపారు. సోమవారం వేరుశనగ కాయలను ఓబుళంపల్లిలో ఆయన అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చెన్నారెడ్డి, ఎంపీఈఓ శ్రీలత రైతులు పాల్గొన్నారు.

కొత్తచెరువు: వేరుశనగ కాయలు రైతులందరికీ అందేలా చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయసలహా మండలి అధ్యక్షులు ఆవుటాల రమణారెడ్డి తెలిపారు. మండలంలోని మీర్జాపురం ఆర్‌బీకేలో విత్తనకాయల పంపిణీని ఆయన ప్రారంభించారు. రెడ్డప్పరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి, మటన్ శంకర్, మాజీ సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి, సర్పంచ్ చెన్నారెడ్డి, ఎంపీటీసీ రమణారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు పోతిరెడ్డి, జిల్లా అగ్రిబోర్డు మెంబర్ కేశవరెడ్డి, చౌరెడ్డి ఉన్నారు.

రైతుల్లో ఆనందం

పుట్టపర్తి: సకాలంలో విత్తనాల పంపిణీతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి అన్నారు. ఆయన సోమవారం బుక్కపట్నం మండలం మారాల రైతు భరోసా కేంద్రంలో మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డితో కలిసి విత్తన కాయలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల అగ్రీ అడ్వైజరీ బోర్డు చైర్మన్ వెంకటచౌదరి, మాజీ సొసైటీ అధ్యక్షుడు విజయారెడ్డి, వైస్ ఎంపీపీ ఆదినారాయణ, మాజీ సర్పంచ్ గంగమనాయుడు పాల్గొన్నారు.

బత్తలపల్లి: రైతన్నల సంక్షేమమే లక్ష్యంగా జగనన్న ప్రభుత్వం పని చేస్తోందని ఎంపీపీ గజ్జెల వెంగళరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు కోటి సుధ, సహకార సంఘం అధ్యక్షులు చల్లా శ్రీరాములు, మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని రైతు భరోసా కేంద్రాల్లో సోమవారం విత్తన వేరుశనగ కాయల పంపిణీని ప్రారంభించారు. నాయకులు రాంభూపాల్‌రెడ్డి, వెంకటరంగారెడ్డి, హనుమంతరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విత్తన వేరుశనగ పంపిణీ ప్రారంభం

నల్లమాడ: నల్లమాడలోని ఒకటో రైతు భరోసా కేంద్రంలో సోమవారం సబ్సిడీ విత్తన వేరుశనగ పంపిణీని ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ దుంగావత్ సునీతాబాయి, మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ సలహా బోర్డు చైర్మన్ రఘునాథరెడ్డి, ఎంపీటీసీ శివారెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కుళ్లాయినాయక్ తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువులో..

నల్లచెరువు: మండల వ్యాప్తంగా ఉన్న వివిధ ఆర్బీకేలలో ఎంపీపీ రమణారెడ్డి, వైస్ ఎంపీపీ నారాయణస్వామి, మేజర్ పంచాయతీ సర్పంచ్ పంచరత్నమ్మ, శ్రీనాథ్‌రెడ్డి, బికారి సాబ్, అగ్రీ అడ్వైజరీ బోర్డు చైర్మన్ ముస్తఫా, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నాగభూషణ, డైరెక్టర్ ఆదిమూర్తి ఆధ్వర్యంలో విత్తన వేరుశనగ కాయల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.